మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

పెద్దపల్లి, ఏప్రిల్ 1(నమస్తేతెలంగాణ): ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పెద్దపల్లిలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. సాంకేతిక సమస్యలతో జీరో బిల్లు రాకుంటే సంబంధిత ఎంపీడీవో కార్యాలయంతో పాటు మున్సిపల్ కార్యాలయంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని, బిల్లు కట్టకుండా వారి సరఫరాను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఐదేళ్లలోపు పత్తిపాక రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామన్నారు. ఎన్నికలు ముగియగానే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇండ్ల మంజూరుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇక్కడ పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్‌సింగ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు ఊట్ల వరప్రసాద్, శశిభూషణ్ కాచే, బొడ్డు రమేశ్, తాడూరి శ్రీమాన్, గోపగాని సారయ్య గౌడ్, కొండి సతీశ్, మినుపల్లి ప్రకాశ్‌రావు, గుమ్మడి కుమార స్వామి, మహేందర్, కోట శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, సుభాష్, నూగిల్ల మల్లయ్య, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జగదీశ్ పాల్గొన్నారు.

'మదర్ థెరిస్సా'లో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ శిక్షణ ప్రారంభం

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్1: పెద్దబొంకూర్‌లోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం టాస్క్ ఆధ్వర్యంలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ శిక్షణను ప్రారంభించారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..మహీంద్ర కంపెనీకి చెందిన ప్రైడ్ ట్రైనర్ అమూల్య, తదితరులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్,శిక్షణాధికారి వెంకటేశ్వర్లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఎస్ఐకి క్రీడాకారుల సన్మానం

రామగిరి, ఏప్రిల్ 1: రామగిరి ఎస్ఐగా పని చేసి బదిలీపై వెళ్లిన కటికె రవి ప్రసాద్‌ను సోమవారం వాలీబాల్ క్రీడాకారులు ఆత్మీయ సన్మానం చేశారు. సెంటినరీ కాలనీలోని రాణీ రుద్రమదేవి స్టేడియంలో ప్రతి రోజూ క్రీడాకారులతో కలిసి వ్యాయామం చేస్తుండేవాడు. ఇటీవల గోదావరిఖనికి బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. సోమవారం ఆయన్ను క్రీడాకారులు సన్మానించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసు కున్నారు. కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం అధ్యక్షుడు బొద్దుల జగన్, పీవీ రావు, రవీందర్, పోరండ్ల శ్రీకాంత్, తన్నీరు ప్రదీప్, గుండారం శ్యాం, కుంట చక్రి, రాము, ప్రణయ్, పీట్ల రాజశేఖర్, కలికోట బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 1: ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ సహకారంతో రామగుండంలోని తబితా ఆశ్రమంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారరామగుండం నగరపాలక సంస్థ కమిషన్ సీహెచ్ శ్రీకాంత్, జిల్లా డిప్యూటీ వైద్యాధికారి కృషాబాయి అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి పిల్లలకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం హెల్త్ సెంటర్ వైద్యులు ఆశ్రంలోని పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశా రు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ పారిజాతం, సైకాలజిస్ట్ డాక్టర్ సాధ్వి మైథలి, డాక్టర్ మహాలక్ష్మీ, సూపర్‌వైజర్ సమ్మయ్య, దివ్య, శ్వతి, లక్ష్మీరాణి, తిరుమలత, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, స్టాఫ్ నర్సు, సామాజిక కార్యకర్త సునీత, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్, సభ్యులు కొమ్ము చందు యాదవ్, ఉహ, శారద, ఏర్రాల రాజయ్య, రేణికుంట్ల నరేంద్ర, శ్రీనివాస్, ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, GURUDEEP SINGH, R/o. 8-2-86/4, Hariharanagar, Kattarampur, Karimnagar, TS. Changed My Name as SARDAR GURUDEEP SINGH, S/o. Sardar Nirmal Singh.
NT-311780

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

చివరి గింజ దాకా కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

పెద్దపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, ఏప్రిల్1: రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ దాకా కొనుగోలు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. యాసంగి పంట ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, జిల్లా వ్యాప్తంగా మరో వారంలో 305 కేంద్రాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. యాసంగి సీజన్‌కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వేయింగ్ యంత్రాలు, సామగ్రి సిద్ధం చేశామని వివరించారు. వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోగా చెల్లింపులు చేసేలా విధంగా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లామార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ట్రక్ షీట్ అందించాలి

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు ట్రక్‌షీట్ అందించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి కలెక్టర్ మాట్లాడారు. రైతు వివరాలు, సాగు చేసిన భూ విస్తీర్ణం, దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని ఏఈవోలు పరిశీలించి, ధ్రువీకరించిన తర్వాతే కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని సూచించారు. ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాతే కొనుగోలు చేయాలన్నారు. రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయక పోయినా నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, డీఏవో దోమ ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ప్రేమ్ కుమార్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సుల్తానాబాద్, ఏప్రిల్ 1 : సుల్తానాబాద్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ ప్రారంభించారు. ధాన్యం తీసుకువచ్చే రైతులు భూమికి సంబంధించిన పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌లతో పాటు మొబైల్ నెంబర్ జత చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, డీసీవో శ్రీమాల, సివిల్ సప్లై డీఎం శ్రీకాంత్‌రెడ్డి, మానిటరింగ్ అధికారి సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి హమీద్, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్‌కుమార్, హమాలీలు, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి, ఏప్రిల్1: జిల్లాలోని ప్రతి పంచాయతీ కార్యాలయంతో పాటు ఎంపీడీవో, తహసీల్ కార్యాలయాల్లో తాగునీటి కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. తాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనల చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. తాగునీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించి, సజావుగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జడ్పీ సీఈవో నరేందర్, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్, డీఈవో డీ మాధవి, డీపీవో ఆశాలత, మిషన్ భగీరథ(ఇంట్రా) ఈఈ శీనివాస్, మిషన్ భగీరథ(గ్రిడ్) ఈఈ కే పూర్ణచందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తాగు నీరందించాలి

వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, ఇంటింటికీ తాగురనీరు సరఫరా చేసేందుకు అవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో కలిసి తాగునీటి సరఫరా, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై సమీక్షించారు. ఎలిగేడు మండలం నేతకానిపల్లి, ఓదెల, సుందిల్ల, కోతులపల్లి, పెద్దపల్లిలోని ఎస్సారెస్పీ కాలనీ, నాయక్‌పల్లి గ్రామాలు మిషన్ భగీరథ కింద కవర్ కాలేదని, ఆయా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వేసవిలో ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా ఏర్పాట్లు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మూర్మూర్‌లోని వాటర్ ట్రీట్మెంట్‌ప్లాంట్ నుంచి అవసరమైన మేర నీరు నిత్యం విడుదలయ్యేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ నీటి సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో వచ్చే చిన్న, చిన్న సమస్యలు, ఆటంకాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఈవో డీ మాధవి, డీపీవో ఆశాలత, గ్రిడ్ ఈ ఈ కే పూర్ణచందర్, ఇంట్రా ఈఈ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎవరికీ చిక్కక.. కూల్చివేతలు యథేచ్ఛగా

లక్ష్మీనగర్‌లో ఓల్డ్ అశోక్ థియేటర్ ముందు గల సులభ్ కాంప్లెక్స్‌ను కూల్చివేస్తున్న కార్పొరేషన్ సిబ్బంది.

కోల్‌సిటీ, ఏప్రిల్ 1: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మాస్టర్ ప్లాన్ అమలు చేయడంలో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ పకడ్బందీ ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని అక్రమ కట్టడాల చిట్టా సంపాదించిన ఆయన ఒక్కొక్కటిగా కూల్చివేస్తూ వస్తున్నారు. గోదావరిఖని ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌లో 40 యేళ్లుగా లీజు పద్ధతిలో కొనసాగించి మూతపడిన ఓల్డ్ అశోక టాకీస్ నుంచి మొదలుపెట్టి రోజు రోజుకూ అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఓల్డ్ అశోక్ థియేటర్‌ను పూర్తిగా తొలగించిన నగర పాలక టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ చుట్టూ ఉన్న దుకాణాలకు అదే రోజు నోటీసులు జారీ చేశారు. వ్యాపారుల నుంచి తిరుగుబాటును గ్రహించిన కమిషనర్ ఆ తర్వాత గోదావరిఖని కవితా థియేటర్ నుంచి మొదలుకొని రాజీవ్ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డుపై ఉన్న నిర్మాణాలను సిబ్బందితో కూల్చివేయించారు. అంతకుముందు ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ మైదానంలో ఉన్న అక్రమ కట్టడాలను సైతం పూర్తిగా తొలగించారు. రెండు రోజులు సెలవులు రావడంతో కూల్చివేతలు ఇక ఉండవనుకునేలోగా సోమవారం ఉదయాన్నే గోదావరిఖని ప్రధాన లక్ష్మీనగర్‌లోని సులభ్ కాంప్లెక్స్‌ను పూర్తిగా కూల్చివేయించారు. ఆ చుట్టూ ఉన్న దుకాణాలను సైతం రెండు రోజుల్లో అక్కడ నుంచి పూర్తిగా తొలగిస్తారని తెలిసి దుకాణాల వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా గత వారం రోజులుగా రామగుండం కార్పొరేషన్‌లో స్పెషల్ ఆపరేషన్ ద్వారా అక్రమ నిర్మాణాలుగా చూపుతూ అప్పటికప్పుడే కూల్చివేస్తున్న కార్పొరేషన్ అధికారులు మరింత కాలం ఆ స్థలాలను ఆక్రమించుకొన్నందుకు ఏమైనా చర్యలు తీసుకుంటారా? లేదా అని సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

శ్రేష్ఠ కిడ్స్ విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్

అవార్డు అందుకుంటున్న అభిగ్నగౌడ్, పాఠశాల యాజమాన్యం

మంథని, ఏప్రిల్ 1: ట్రస్మా, ఈఅభ్యాస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింపియాడ్ రాష్ట్ర స్థాయి పరీక్షలో మంథనిలోని శ్రేష్ఠ కిడ్స్ పాఠశాల ఐదో తరగతి విద్యార్థి వేముల అభిగ్నగౌడ్ ప్రతిభ చూపాడు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. అదే విధంగా శ్రేష్ఠ కిడ్స్ పాఠశాల సైతం ట్రస్మా ఒలంపియాడ్‌లో బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియం లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు వేముల అభిగ్నగౌడ్‌కు, స్కూల్ యాజమాన్యానికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ బిందు మాట్లాడుతూ విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడంలో తోడ్పాటును అందించిన తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

అన్న.. మీ వెంటే ఉన్నాం..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కార్పొరేటర్ సతీశ్‌కుమార్ బహిరంగ లేఖ

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 1: 'అన్నా మేమంతా మీ వెంటే ఉన్నాం.. ఉంటాం' అంటూ రామగుండానికి చెందిన బీఆర్ఎస్ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బహిరంగ లేఖను రాసి విడుదల చేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఎన్నో పదవులు అనుభవించిన వారు ఈ రోజు పార్టీని వీడడం బాధాకరమన్నారు. కడియం శ్రీహరి, కేకే వంటి బడా నాయకులు నీతి, నిజాయితీ లేకుండా పార్టీని వీడారని, వాళ్లు వెళ్లిపోయినా పార్టీ జరిగే నష్టమేమీ లేదన్నారు. బీఆర్ఎస్ నేడు అధికారంలో లేనప్పటికీ పార్టీ శ్రేణులు ప్రజల కష్టకాలం, ప్రజా సమస్యలను మరింతగా లోతుగా తెలుసుకునే మంచి అవకాశం లభించినట్లుగా పేర్కొన్నారు. టూరిస్టులు, బ్రోకర్లు వస్తారు.. పోతారు కానీ, కార్యకర్తలు లోకల్ ఉండి ప్రజల పక్షాన నిలుస్తారని, ఏ విషయంలో తగ్గేది లేదన్నారు. ఇదే ప్రజల ఆశీస్సులతో రెట్టింపు ఉత్సాహంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్నా చివరకు అంతిమ విజయంగా ప్రజల కోసం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తామన్నారు. రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌తో తమ ప్రయాణం గర్వంగా ఉందన్నారు. 'కేసీఆర్ సాబ్ అగేబఢో హమ్ ఆప్‌కే సాత్ హై' ఒక విన్నపంతో పార్టీ కార్యకర్తలతో అధిక సమయం కేటాయించాలని కోరారు.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిని మార్చాలని మంత్రికి వినతి

పెద్దపల్లి, ఏప్రిల్1: పెద్దపల్లి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిని మార్చాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అఖిల భారత జాతీయ యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఇచ్చారు. సోమవారం పెద్దపల్లికి వచ్చిన మంత్రికి, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సమక్షంలో ఊట్ల వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రకటించిన పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని మార్చాలని, కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మాదిగ సామాజిక వర్గం నుంచి ఎవరికైన అవకాశం కల్పించాలని వరప్రసాద్ మంత్రిని కోరారు.

న్యాయ పోరాట దీక్ష..

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 5న చేపట్టబోయే న్యాయ పోరాట దీక్షకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు ఉట్ల వరప్రసాద్ విన్నవించారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని న్యాయ పోరాట దీక్ష చేస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంథని, ఏప్రిల్1: పలు బాధిత కుటుంబాలను జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. పట్టణంలోని శ్రీరామ కాలనీకి చెందిన బుద్ధార్థి వెంకన్న ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మధూకర్ పరామర్శించారు. వెంకన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంథని మండ లం సూర్యపల్లి కి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల రాజబాబు ఆనారోగ్యంతో బాధపడుతూ, కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్1: తారుపల్లి మాజీ సర్పంచ్ భైరం రమేశ్ తండ్రి భైరం యాదగిరి, పెగడపల్లి లో బుర్ర నాగమల్లు లు ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట పెద్దపల్లి జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధు, ఎంపీపీ నూనేటి సంపత్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోవుల పట్టివేత

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 1: నాలుగు గోవులను ఆదివారం అర్ధరాత్రి అక్రమం గా తరలి స్తుండగా హిందూ వాహిని కార్యకర్త ఉయ్యాంకర్ సాయి కుమార్ పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ రైతులకు కల్పవల్లిగా ఉపయోగపడే గోవులను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని కాపాడాలన్నారు. నిత్యం మున్సిపల్ అధికారులు వధశాలల వద్ద తనిఖీలు నిర్వహిస్తే ఎన్నో ఆవులను రక్షించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆవులను రక్షించేందుకు హిందూ వాహిని ఎలాంటి నిర్ణయాలకైనా వెనుకాడబోదన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంథని, ఏప్రిల్1: పలు బాధిత కుటుంబాలను జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. పట్టణంలోని శ్రీరామ కాలనీకి చెందిన బుద్ధార్థి వెంకన్న ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మధూకర్ పరామర్శించారు. వెంకన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంథని మండలం సూర్యపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల రాజబాబు ఆనారోగ్యంతో బాధపడుతూ, కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్1: తారుపల్లి మాజీ సర్పంచ్ భైరం రమేశ్ తండ్రి భైరం యాదగిరి, పెగడపల్లి లో బుర్ర నాగమల్లు లు ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట పెద్దపల్లి జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధు, ఎంపీపీ నూనేటి సంపత్, ఆయా గ్రామాల ఎంపీటీసీ లు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిషేధాజ్ఞలు కొనసాగింపు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 1: బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేధాన్ని రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు పొడగిస్తున్నట్లు సీపీ ఎం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే డీజే, డ్రోన్‌లపై ఉన్న నిషేధాజ్ఞలను కూడా పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు ఈ నెల 1 నుంచి మే 1 వరకు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ధనలక్ష్మీ పూజ

గోదావరిఖని, ఏప్రిల్ 1: 2024-25 ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఫైనాన్స్, అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ధనలక్ష్మీ దేవి పూజ నిర్వహించారు. డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీ బాయి అధ్యక్షతన జీఎం చింతల శ్రీనివాస్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతన సంవత్సరం గణాంకాలు ఏప్రిల్‌లో మొదలై మార్చితో ముగుస్తాయని, ప్రతి ఆర్థిక సంవత్సరం మొదటి రోజున లక్ష్మీదేవి పూజ ఆనవాయితీగా లక్ష్మీదేవి కృప కటాక్షాలకు సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించుకొని మంచి లాభాల బాటలో ముందుకెళ్లాలని కోరారు. కార్యకమంలో ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఇంజినీర్ రామ్మూర్తి, డీజీఎం ధనలక్ష్మి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనే య ప్రసాద్, డీజీఎం రాజం, బాలసుబ్రమణ్యం, శ్రీహర్ష, సత్య నారాయణ, అంజయ్య పాల్గొన్నారు

సమష్టి కృషితో లక్ష్య సాధన

- ఆర్జీ-1 లో 150 శాతం బొగ్గు ఉత్పత్తి
- జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, ఏప్రిల్ 1: సమష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించామని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. ఆర్జీ-1 ఏరియాలో చివరి నెలలో 150 శాతం బొగ్గు ఉత్